క్లుప్తంగా

వైభవంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

రామాయంపేట(మెదక్): మండలంలోని రాయిలాపూర్‌లో పెద్దమ్మ ఆలయ 14వ వార్షికోత్సవాలు బుధవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం నిర్వహించారు.

ఘనంగా గంగమ్మ ఆలయ వార్షికోత్సవం



గంగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో గంగమ్మ ఆలయ వార్షికోత్సవాలను బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగమ్మ, మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, వేంకటేశ్వర ఆలయ ధర్మకర్త కిషన్‌రావు గంగపుత్ర సంఘం నాయకులు బాలపోచయ్య, పెద్దల నర్సింలు, గోపాల్, అశోక్, నర్సింలు, కోటయ్య, బాలయ్య, నాగులు గ్రామానికి చెందిన భక్తులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



టీషర్ట్‌లు అందిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): యువత వారికి నచ్చిన క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు క్రీడా సామగ్రి, టీషర్ట్‌లు అందజేశారు. దొంతి గ్రామానికి చెందిన కాముని దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. వెల్దుర్తి మండలం మహమ్మద్ నగర్ తండాలో సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు రూ.25 వేల నగదుని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యం, నాగరాజు, ఖాదీర్ తదితరులు ఉన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్ నగర్ గ్రామంలో గ్రామస్తులకు వైద్యసిబ్బంది టీబీ వ్యాధిపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు రాజమణి, మజీదాబేం మాట్లాడుతూ.. మూడు రోజులకన్న ఎక్కువగా దగ్గు తగ్గనట్లయితే తెమడ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. జాగ్రత్తలు పాటిస్తు క్రమం తప్పకుండా మందులు వాడటం వల్ల పూర్తిగా టీబీ నయం అవుతుందని తెలిపారు. గ్రామస్తులు వైద్యసిబ్బందికి సహకరించాలన్నారు.

వైద్యపరీక్షల పరిశీలన



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న వెల్‌నెస్ సెంటర్‌లో గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన వైద్యపరీక్షలను బుధవారం ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ పరిశీలించారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తహీనత నివారణకు పాలు, కోడిగడ్డు, ఆకుకూరలు అధికంగా తినాలని చెప్పారు. ఏఎన్ఎం ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

నర్సాపూర్ రూరల్: మండలంలోని కొండాపూర్‌లో వెలసిన పెద్దమ్మ ఆలయ 5వ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించున్నారు. మధ్యాహ్నం అమ్మవారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ కిషన్, ఉత్సవ కమిటీ సభ్యులు శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ష బీభత్సం

- నష్టపోయిన పంటలు.. తడిసిన ధాన్యం
- పరిశీలించిన అధికారులు
- ఆందోళనలో రైతులు



టేక్మాల్(మెదక్): అచ్చన్నపల్లిలో ..



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో ..



చేగుంట(తూప్రాన్): ఇబ్రహీంపూర్‌లో ..



కొల్చారం(నర్సాపూర్): సంగాయిపేటలో కల్లాల వద్ద వర్షపు నీటిలో ధాన్యం రాశులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో ..



నర్సాపూర్ రూరల్: తిరుమలాపూర్‌లో..



కౌడిపల్లి(నర్సాపూర్): తునికిలో ..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేట శివారులో రాలిన మామిడికాయలు



శివ్వంపేట(నర్సాపూర్): నేలరాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న అధికారులు



రామాయంపేట(మెదక్): తడిసి నీరు కారుతున్న ధాన్యాన్ని చూపుతున్న కాంగ్రెస్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షంతో దెబ్బతిన్న వరి పంట పొలాలను, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని మండల తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి ఏఈఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇబ్బందులు రాకుండా రైతులకు పూర్తి అండగా ఉంటామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్ కుమార్ రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన సమావేశంలో విలేకరులతో తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో ఈదురు గాలులతో మామిడి కాయలు నేలరాలాయి. దీంతో పాటు చేతికి వచ్చిన వరి వంటకు నష్టం జరిగింది. నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. ఉద్యానవన శాఖ జిల్లా అధికారి నర్సయ్య, వ్యవసాయ సిబ్బంది నష్టపోయిన పంటలను పరిశీలించారు. 64 ఎకరాల్లో మామిడి పంటకు నష్టం జరిగిందని వ్యవసాయ సిబ్బంది చెప్పారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోమంగళవారం రాత్రి ఉరుములతో కూడిన వర్షం కారణంగా పలు గ్రామాల్లో వరి మేదలు తడిసి ముద్దయ్యాయి. మంతుర్, కాజీపేట, తిరుమలాపూర్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల రైతులు చేతికి వచ్చిన వరి పంటను కోసి మేదలు వేసుకున్నారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో మేదలు తడిచాయి. దీంతోపాటు నర్సాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు పడింది. దీంతో పాటు రెడ్డిపల్లి ఫీడర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు తెగిపోవడంతో కొన్ని గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. ఉదయం విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు చేశారు.

వెల్దుర్తి(తూప్రాన్): అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక్క మాసాయిపేట మండలంలోనే అకాల వర్షానికి సుమారు 148 మంది రైతులకు సంబంధించి 128 ఎకరాల్లో వరిపంట, 24 మంది రైతులకు సంబంధించి 118 ఎకరాల్లో మామిడిపంట దెబ్బతిందని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ తెలిపారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని అచ్చన్నపల్లి గ్రామంలో వరి కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని పెద్దశంకరంపేట ఏడీఏ రాంప్రసాద్, తహసీల్దార్ హర్దీప్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ మదుసూధన్‌లు బుధవారం పరిశీలించారు. ఇందులో ఏఈఓ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): అకాల వర్షానికి మండలంలోని గ్రామాల్లో దాదాపు మూడు వేయిల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ఏడీఏ వసంతసుగుణ అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ పరిశీలనలో వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఏఈఓలు అశోక్‌రెడ్డి, సర్పంచ్ రాములు, గ్రామస్తులు ఉన్నారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని తొనిగండ్ల గ్రామం వద్ద వర్షానికి దెబ్బతిన్న పంటలను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. పంట నష్టం వివరాల నివేదికను ఉన్నతాధికారులకు పంపాలని ఎమ్మెల్యే వ్యవసాయశాఖ అధికారి రాజ్‌నారాయణను ఆదేశించారు.

చిన్నశంకరంపేట(మెదక్): పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని పీసీసీ కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు ఆవుల భాగ్యలక్ష్మితో కలిసి మండలంలోని జంగరాయి, గవ్వలపల్లి, శాలిపేట, గజగట్లపల్లి, టీ.మాందాపూర్ గ్రామాల్లో తడిసన ధాన్యం, నష్టపోయిన వరి పంటలను పరిశీలించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని బోనాల్, ఇబ్రహీంపూర్, బీకొండాపూర్ గ్రామాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరకు శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. పరిశీలనలో నాయకులు శ్రీనివాస్, వడ్లనవీన్, స్టాలిన్, అంజనేయులు, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాలిన ధాన్యం గింజలు, రైతులు ఆరబోసిన తడిసిన ధాన్యాన్ని పరిశీలించామని ఏఈఓ భూపాల్ అన్నారు. కార్యక్రమంలో రైతులు గోపాల్, విఠల్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 20 వేల నష్టపరిహారం చెల్లించాలని నార్సింగి మండల కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. పార్టీ జిల్లా నాయకులు గొండస్వామి, ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌గౌడ్, మండలాధ్యక్షుడు గోవర్ధన్ దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. సమావేశంలో నాయకులు శంకర్‌నాయక్, కేశవులు, ఎల్లం, గణేశ్, కుర్షీద్, జగన్, గోపాల్, నరేశ్, సుభాశ్, మధు, నవీన్, మహిపాల్, బాషా పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో పంట నష్టం వివరాలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నిజాంపేట(మెదక్): మండల వ్యాప్తంగా పొలాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. మండలంలో సుమారుగా 450 మంది రైతులకు సంబంధించి 575 ఎకరాల వరి పంట నష్టపోయిన్నట్లు తెలిపారు. అలాగే 11 మంది రైతులకు చెందిన 30 ఎకరాల్లోని మామిడి పంట నష్టం జరిగిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారులు గణేశ్, శ్రీలత, కావేరి, ఎంపీపీ సిద్దరాములు, రైతులు మాధవారెడ్డి, బాగిరెడ్డి, రాజు ఉన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): ధాన్యం పరిశీలిస్తున్న పీసీసీ కార్యదర్శి బాలకృష్ణ, ఎంపీపీ భాగ్యలక్ష్మి



చేగుంట(తూప్రాన్): బోనాల్ శివారులో..



నిజాంపేట(మెదక్): నస్కల్‌లో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో..



రామాయంపేట(మెదక్): దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌రూరల్: వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రమేశ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మెదక్ నియోజకవర్గంలో సాయంత్రం వరకు ఎంత నష్టం జరిగిందని అధికారుల ద్వారా రిపోర్టు తీసుకుని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన ఇళ్లను పరిశీలించారు. ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మెదక్ ఆర్డీఓ సాయిరాం, ఎమ్మార్వో నవీన్ కుమార్, సర్పంచ్ దేవాగౌడ్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు సోములు, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజల ఆదరణ లభిస్తుంది

మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్



వాల్ రైటింగ్‌ను పరిశీలిస్తున్న మురళీయాదవ్, మల్లేశ్‌గౌడ్, నాయకులు

నర్సాపూర్: బీజేపీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాల్లో భాగంగా బూత్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి బూత్ కమిటీలకు ప్రతినిధులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ప్రతీ బూత్ పరిధిలో వాల్ రైటింగ్ కార్యక్రమం చేపడతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. పట్టణంలోని పలు వార్డుల్లో వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని వారు పరిశీలించామని వివరించారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని రైతు వేదికలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి 42 మంది లబ్ధిదారులకు బుధవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

పంటల పరిశీలన

మండలంలోని పలు గ్రామాల్లో పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్దరాములు, తహసీల్దార్ గంగా ప్రసాద్, వ్యవసాయ అధికారి సతీష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎంపీపీ నవనీత

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తుందని ఎంపీపీ నవనీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గొర్రెల కాపరుల కోసం సబ్సిడీపై గొర్రెలను పంపిణీపై వెటర్నరీ వైద్యురాలు లక్ష్మి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, అసిస్టెంట్ డైరక్టర్ జనార్ధన్‌రావు, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, నాయకులు వెంకట్‌గౌడ్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, యాదవ సంఘం సభ్యులు, వెటర్నరీ జేఎల్ఓ రాజారం, రెహమాన్, సుధ్యరన్, మంజుల, లింగం, రామస్వామి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల వాట్సాప్ గ్రూపుల నుంచి జీపీఎస్‌ల లెఫ్ట్

కౌడిపల్లి(నర్సాపూర్): జీపీఎస్ (జూనియర్ పంచాయతీ కార్యదర్శులు) నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం రాష్ట్ర జీపీఎస్ కమిటీ పిలుపు మేరకు మండలంలోని జీపీఎస్‌లు అధికారుల వాట్సాప్, టెలిగ్రాం తదితర గ్రూపుల నుంచి లెఫ్ట్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల జీపీఎస్‌ల సంఘం అధ్యక్షుడు గోల్యానాయక్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. జీపీఎస్‌లు విధుల్లో చేరి నాలుగేళ్లు పూర్తి అయిందన్నారు. ప్రభుత్వం మాత్రం ఇంకా రెగ్యులర్ చేయలేదని చెప్పారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కొనసాగుతున్న వీఓఏల నిరసనలు



వీధులను శుభ్రం చేస్తున్న వీఓఏలు

మనోహరాబాద్(తూప్రాన్): తమ డిమాండ్లను ప్రభుత్వం నేరవేర్చాలని ఐకేపీ వీఓఏలు వీధులను శుభ్రం చేస్తూ నిరసనలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వీఓఏల దీక్షల్లో భాగంగా వీధులను శుభ్రం చేసి తమ నిరసనలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనాలతో పాటు, సెర్ప్ ఉద్యోగులుగా వీరిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న జేపీఎస్‌లు

పెద్దశంకరంపేట(మెదక్): జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి జేపీఎస్‌లు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేపీఎస్‌లు మాట్లాడుతూ.. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించామని, వెంటనే తమను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



దెబ్బతిన్న పంట పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): జిల్లా వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి ఎల్లాపూర్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వీరి వెంట రైతులు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఎప్పుడో..!



ధర్మాసాగర్ కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యం కుప్పలు

కౌడిపల్లి(నర్సాపూర్): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభం అవుతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఓవైపు వరి కోతలు ముమ్మరంగా మరోవైపు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు పేరుకుపోతున్నాయి. దీనికి తోడు వాతవరణంలో మార్పులతో ఈదురుగాలులు వర్షం కురుస్తుండటంతో రైతులలో ఆందోళన చెందుతున్నారు. కౌడిపల్లి మండలంలో యాసంగి పంటకు 12,411మంది రైతులు 16,869 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. మండలంలో ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. ఈనెల 23న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ప్రచారం జరిగినా ఎందుకో ప్రారంభం కాలేదు. అధికారులు స్పందించి త్వరగా ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

ఫసల్‌బీమా ఉంటే రైతులకు న్యాయం జరిగేది



పంటలను పరిశీలిస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): రాష్ట్రంలో ఫసల్‌బీమా అమలు చేసి ఉంటే ఆకాల వర్షంతో పాటు వడగండ్లతో పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగి ఉండేదని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శాలిపేట గ్రామంలో ఆకాల వర్షంతో నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గణేశ్‌నాయక్, మూర్తి వంకర్, అశోక్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆర్టిజన్ల సమ్మెకు సీఐటీయూ పూర్తి మద్దతు

కొల్చారం(నర్సాపూర్): తెలంగాణ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమ్మెకు సీఐటీయూ పూర్తి మద్దతు ఉంటుందని మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టిజన్లు చాలీచాలని వేతనాలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని, వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అదేవిధంగా పీఆర్‌సీని అమలు చేయాలని., లేని పక్షంలో సీఐటీయూ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. పీఆర్‌సీ 50 శాతం అమలు చేయాలని, కార్మికులు ఎవరు కష్టపడ్డా సీఐటీయూ అండగా ఉంటుందని ఆమె అన్నారు.

◆ బైక్ దొంగకు జైలు శిక్ష

మనోహరాబాద్(తూప్రాన్): బైక్ దొంగతనం కేసులో ఒకరికి జైలు శిక్షపడిన ఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత సంవత్సరం ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాకు చెందిన షికారి అర్జున్ మనోహరాబాద్‌లో బైక్ చోరీ చేసి పోలీసులకు దొరికిపోయాడు. మెదక్ ప్రథమశ్రేణి కోర్టులో పీపీ నవీన్ వాదనతో జడ్డి రిటా లాల్చంద్ ముద్దాయి అర్జున్‌కు 8 నెలల సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

◆ మే14 వరకు పాలిటెక్నిక్ దరఖాస్తులు

చేగుంట(తూప్రాన్): పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 14 వరకు పొడిగించినట్లు చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పూర్తి చేసి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం 2 వందల రూపాయల అపరాధ రుసుముతో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి మే 14 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.